RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

కింద పడ్డానని ఆగిపోకు,
తిరిగి ప్రయత్నం చేస్తే
విజయం నీదే
- అబ్దుల్ కలాం

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 236
మంగళవారం, ఆగస్టు 11, 2026, పేజీలు - 4 వెల : 2/-

# "ప్రతీ ఇంటా జాతీయ జెండా ఎగురవేయండి"

## దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక పిలుపు

**న్యూఢిల్లీ :** జాతీయ పతాకం మన దేశ గౌరవానికి నిదర్శనమని.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పౌరులంతా ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రతీ ఇంటా త్రివర్ణ పతాకం ఎగురవేసి 'వికసిత భారత్' పట్ల మన కట్టుబాటును చాటాలని ఆకాంక్షించారు. అలాగే క్విట్ ఇండియా ఉద్యమ వీరుల ధైర్యసాహసాలను ప్రధాని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మరోవైపు కేరళలో వందేమాతర గీతంలోని మొదటి రెండు చరణాలనే పాడతామని అక్కడి నేతలు స్పష్టం చేశారు.మన జాతీయ పతాకం భారతదేశ ప్రతిష్టకు, ఆత్మగౌరవానికి నిదర్శనమని, రాబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే 'హర్ ఘర్ తిరంగా' (ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం) కార్యక్రమంలో దేశప్రజలంతా అత్యంత ఉత్సాహంతో పాలుపంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మువ్వన్నల జెండా భారతీయులు అందరికీ



నిరంతరం నూతన ప్రేరణను అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే 'వికసిత భారత్' లక్ష్యానికి ప్రతీకగా ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి మన ఉమ్మడి ఐక్యతను, కట్టుబాటును చాటాలని కోరారు. 2022 నుంచి నిరంతర ప్రతిజ్ఞ..దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కోట్లాది మంది పౌరులు తమ నివాసాలపై జాతీయ జెండాను సగర్వంగా ఆవిష్కరించేలా ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం 2022వ సంవత్సరం నుంచి ఈ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారాన్ని చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈసారి కూడా అదే స్థాయిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న 'క్విట్ ఇండియా' ఉద్యమకారుల త్యాగాలను ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 1942 ఆగస్టు 9వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ నేతృత్వంలో ప్రాణం పోసుకున్న క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటానికి ఒక బలమైన, నిర్ణయాత్మక దిశానిర్దేశం చేసిందని కొనియాడారు. ఆ చారిత్రక ఘట్టంలో పోరాడిన వీరులు ప్రదర్శించిన అద్భుతమైన ధైర్యసాహసాలు, స్పష్టం చేశారు.

### నాగార్జున సాగర్ లో వైభవోపేతంగా..

## : సీఎం రేవంత్ రెడ్డి రాక



**హైదరాబాద్, ఆగస్టు 10 :** తెలంగాణలో వర్షాలు సమృద్ధిగా కురిసి, జలాశయాలు నిండుకుండల్లా కళకళలాడాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం మహా వరుణయాగాన్ని నిర్వహిస్తోంది. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్.. దీనికి వేదిక అయింది. జల వనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఈ వరుణయాగాన్ని శాస్త్రోక్తంగా ప్రారం భిం చారు. ఈ తెల్లవారు జామున 4 గంటలకు నాగార్జున సాగర్ విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో ఈ క్రతువు ఆరంభమైంది. అత్యంత వైభవోపేతంగా కొనసాగుతోంది.రాష్ట్రం సుభిక్షంగా ఉండటమే ఈ యాగం ముఖ్య ఉద్దేశ్యం. దీనికోసం యాగశాల ప్రాంగణంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మొత్తం 11 హోమగుండాలను ఇక్కడ ప్రత్యేకంగా సిద్ధం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 108 మంది ప్రముఖ వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు. యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయం అర్చకులు ఆధ్వర్యంలో యాగం కొనసాగుతోంది.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. ఈ యాగశాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తోన్నారు. వ్యవసాయానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే ప్రధాన జలాశయం నాగార్జున సాగర్ వద్ద ఈ యాగం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### మనుషులకు 'ఆధార్' లాగే..

## భూములకూ 'భూధార్'

: మంత్రి పొంగులేటి



**హనుమకొండ, ఆగస్టు 10:** జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు.ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

### 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో

## ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలి

: బండి సంజయ్

**హైదరాబాద్, ఆగస్టు 10 :** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద జాతీయ జెండాను



ఈరోజు (సోమవారం) ఎగురవేశారు. అనంతరం పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లార. ఈ సందర్భంగా మీడియాకు బండి సంజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు.'తిరంగా యాత్ర'లను విజయవంతంగా నిర్వహించాలి..దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఈరోజు నుంచి 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో 'తిరంగా యాత్ర'లను విజయవంతంగా నిర్వహించాలని బీజేపీ శ్రేణులను బండి సంజయ్ కోరారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి భారతీయుడు, విద్యార్థులు పెద్దఎత్తున భాగస్వామ్యమై స్వచ్ఛందంగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంపై తమకున్న భక్తిభావాన్ని చాటుకోవడానికి ఇది సువర్ణావకాశమని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవానికి ముందుగా, ఆగస్టు 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు సంజయ్ కోరారు.

## తమిళ్ తాయ్ వాళ్తుతోనే ప్రారంభం..

### తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం..



**తమిళనాడు:** తమిళనాడులో భాషా, సాంస్కృతిక గుర్తింపునకు సంబంధించిన కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాళ్తు'ను తప్పనిసరిగా ఆలపించేలా ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తమిళనాడు శాసనసభ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదించింది తీర్మానం ప్రకారం తమిళనాడులోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాళ్తు'ను ఆలపించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానానికి అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా మద్దతు లభించింది. డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్, పీఎంకే, వీసీకే, సీపీఐ, బీజేపీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ తదితర పార్టీల సభ్యులు తీర్మానానికి మద్దతు తెలిపారు. అనంతరం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది 'తమిళ్ తాయ్ వాళ్తు' విషయంలో తమిళనాడులో రాజకీయ వివాదం కొనసాగుతోంది ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముందుగా వందే మాతరం, జాతీయ గీతం తర్వాత 'తమిళ్ తాయ్ వాళ్తు'ను ఆలపించడంపై విమర్శలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో గతంలోలాగానే ముందుగా 'తమిళ్ తాయ్ వాళ్తు' గీతాన్ని ఆలపించాలనే డిమాండ్ మరింత బలపడింది.

### వాళ్లు దోషులైనా లేదా

## అసమర్థులైనా అయ్యుండాలి

: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** పార్లమెంటుకు విద్యార్థుల ర్యాలీ సందర్భంగా పోలీసు బలప్రయోగానికి దిగడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఉదంతంలో పాలకులు దోషులైనా లేదా అసమర్థులైనా అయ్యుండా లంటూ ఘాటు వ్యా ఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.'పెల్లెట్ గన్నులు, ముళ్లు ఉన్న బాటన్స్, టియర్ గ్యాస్.. వీటితో విద్యార్థులపై దాడులు జరిగాయి. శాంతి యుతంగా ప్రశ్నలు అడిగిన వారిపై దాడులు జరిగాయి. యువతులను కూడా పోలీ సులు కొట్టారు.



పలువురికి ఎముకలు విరిగాయి. ప్రశ్నలు అడిగిన వారితో మోదీ ప్రభుత్వం అనాగరికంగా వ్యవహరించింది'పార్లమెంటు సమావేశాలు 20 రోజులుగా జరుగుతున్నా హోం మంత్రి సభకు రాలేదు. విద్యార్థులపై బలప్రయోగంపై చర్చించేందుకు ప్రతిపక్షం ప్రవేశపెట్టిన ప్రతి తీర్మానం తిరస్కరణకు గురైంది. ఈ మౌనం నిర్లక్ష్యమో మరొకటో కాదు.. అక్కడ జరిగిన హింసకు ఆమో దం. వాళ్లు దోషులైనా అయ్యుండాలి లేదా అస మర్థులైనా అయ్యుండాలి. సుప్రీం కోర్టు పర్య వేక్ష ణలో ఈ ఉదంతంపై దర్యాప్తు జరగాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అప్పటివరకూ మా పోరాటం ఆగదు' అని ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## రెండేళ్ళపాటు రూ.50వేల వడ్డీలేని రుణం..

### మంత్రి ప్రకటనతో ఏపీలో వారికి తీపికబురు!


**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు బాసటగా నిలుస్తుంది. ఈ క్రమంలో తాజాగా పొగాకు రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు గుంటూరు జిల్లా పర్యటన సందర్భంగా పలు సంక్షేమ చర్యలు ప్రకటించారు. ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల చొప్పున రెండేళ్ల కాలపరిమితితో వడ్డీ లేని రుణం అందజేయాలని అధికారులను ఆదేశించారు.పొగాకు రైతులకు రూ.1,000 చొప్పున ప్రత్యేక ప్రోత్సాహం మార్కెట్లో ధరలు లేక ఇబ్బంది పడుతున్న పొగాకు రైతులను ఆదుకోవడం కోసం ఏపీ ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే ఈ క్రమంలోనే ధరల నష్టాన్ని పూడ్చడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో కిలో పొగాకు



అదనంగా 20 రూపాయలు చొప్పున క్వింటాళ్లకు 1000 రూపాయలను చెల్లించాలని నిర్ణయించారు . అదనంగా క్వింటా పొగాకుకు రూ.1,000 చొప్పున ప్రత్యేక ప్రోత్సాహకం ఇవ్వటం పొగాకు రైతులకు కాస్త ఊరట9 రోజులలోపే ఈ మొత్తం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమమార్కెట్‌లో కొనుగోళ్లు పూర్తయిన 9 రోజులలోపే ఈ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు వివరించారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రైతులకు త్వరగా ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామన్నారు. మార్కెట్ సమతుల్యత, గిట్టుబాటు ధరలు కాపాడే ఉద్దేశంతో వచ్చే ఏడాది పొగాకు సాగును 80 మిలియన్ కిలోలకు పరిమితం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.రైతులకు ప్రభుత్వం అండగా ఉందన్న మంత్రిప్రభుత్వం రైతులకు మండిపడ్డారు.

## మనసు మార్చుకున్న ట్రంప్..

### అణు ఒప్పందం లేకుండానే యుద్ధం ముగింపు?



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో యుద్ధం విషయంలో మనసు మార్చుకున్నట్లు తెలుస్తోంది. అణు ఒప్పందం లేకుండానే ఆయన యుద్ధాన్ని ముగించాలని భావిస్తున్నారని సమాచారం. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం మేరకు.. గత కొన్ని నెలలుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అమెరికా విజయం సాధించిందని ట్రంప్ ప్రకటన చేయబోతున్నారు. అంతర్జాతీయ రవాణా కోసం ఇరాన్ 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్'ను తిరిగి పూర్తిగా తెరిస్తే.. కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగించేందుకు ఆయన మొగ్గు చూపుతున్నారు.2025 జూన్ నెలలో జరిగిన 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' దాడి వల్ల ఇరాన్ అణు మౌలిక సదుపాయాలు భారీగా దెబ్బతిన్నాయని, దాని కారణంగా ఇరాన్ అణ్వాయుధ తయారీని ఇప్పట్లో మొదలుపెట్టలేదని ట్రంప్ తన సీనియర్ సహాయకులతో చెప్పారు. ఇరాన్ ఆర్థికంగా, సైనికపరంగా ఎక్కువ కాలం నిలబడలేదని, ఈ యుద్ధం చాలా త్వరగా ముగిసిపోతుందని వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా తన సైనిక లక్ష్యాలన్నింటినీ ఇప్పటికే పూర్తి చేసిందని ఆయన భావిస్తున్నారు.

# మణికొండ శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు-అమ్మవారిని దర్శించుకున్న ప్రత్యేక ఆహ్వానితులు..**

(స్పెషల్ కరస్పాండెంట్) మణికొండ,ఆగస్టు,10, మెదక్ టుడే న్యూస్: మణికొండలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బ్రహ్మానందం చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బోనాల ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సెక్రటేరియట్ ఉద్యోగి, ఆత్మీయ బంధువు నరేష్ చారి చురుకైన పాత్ర పోషించారు. ఉత్సవాలకు విచ్చేసిన పెద్దలను, ప్రముఖులను ఆత్మీయంగా సత్కరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తనవంతు సహకారం అందించారు. సేవాభావంతో, అందరినీ కలుపుకొని ముందుకు సాగిన నరేష్ చారి తీరు పలువురికి ప్రేరణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు బ్రహ్మానందం చారి మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్లు రమణా రెడ్డి, భాస్కర్, సత్యనారాయణ రెడ్డి, అలాగే భరత్, శరత్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా కృష్ణారెడ్డిపెట్ గ్రామ శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు!

**-భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు..**



అమీన్పూర్ ఆగస్టు 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కృష్ణారెడ్డిపెట్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో కనులపండువగా జరిగాయి. గ్రామంలోని ప్రతి ఇంటా పండుగ కళ ఉట్టిపడగా, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పవిత్ర వేడుకల్లో ముఖ్య అతిథులుగా యువ నాయకుడు దొంతి పెంటేష్ ముదిరాజ్, చీమలదారి కృష్ణ, గోపి, రాజశేఖర్, నీరుడు ఆనంద్ తదితరులు వికసించిన వదనాలతో, భక్తిభావంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరిక్షేమం కోసం మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు మరియు అతిథుల మాటల్లో: ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మరియు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..."మా కృష్ణారెడ్డిపెట్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ప్రతి ఏటా ఎంతో అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మా ఆనవాయితీ. గ్రామ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఏకమై, అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం మా గ్రామం యొక్క ప్రత్యేకత. అమ్మవారి కృపతో మా గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా, పాడిపంటలతో, ఎలాంటి ఆపదలు లేకుండా ప్రశాంతంగా వర్ధిల్లుతుంది. ఈ పవిత్ర వేడుకల్లో గ్రామ యువకులు, పెద్దలు అందరూ కలిసికట్టుగా పాల్గొని పండుగను విజయవంతం చేయడం ఎంతో సంతోషకరం." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు తలలపై బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు.

# కొల్చారం మండల గర్భిణీ స్త్రీలకు "మాతృదేవోభవ" కానుక

**300 మంది గర్భిణీలకు ఉచితంగా ప్రోటీన్ కిట్ల పంపిణీ**




కొల్చారం, ఆగస్టు 10 ( మెదక్ టుడే న్యూస్): కొల్చారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో "మాతృదేవోభవ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 300 మంది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రోటీన్ కిట్లను పంపిణీ చేశారు. కొల్చారం మండల కేంద్రంలోని బాబా గార్డెన్స్‌తో పాటు రంగంపేటలోని శ్రీ రంగనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం అందించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యానికి తోడ్పడాలనే ఉద్దేశంతో "మాతృదేవోభవ" కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉండటం, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా జన్మించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలతో కలిసి ఆవుల రాజిరెడ్డి భోజనం చేశారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి






ఆరోగ్య పరిస్థితులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు చందాపురం మధుసూదన్ రెడ్డి, నాయిని వెంకట్ గౌడ్, నెల్లి సంగమేశ్వర్, రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొండ కృష్ణ, కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు ఆశన్నగారి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనా ర్ధన్ రెడ్డి, పంజా గౌడ్, రామకృష్ణారెడ్డి, పహాడ్ శ్రీశైలం, కొమ్ముల రవీందర్ గౌడ్, కోట శ్రావణ్, వెంకట్ గౌడ్, ఊరడి విజయ్, అశోక్, అయిలి నవీన్, దర్జీ రాజు, ఆగం గౌడ్ పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఇంటెలిజెంట్ ఐఓటీ నెట్ వర్క్ ఆప్టిమైజేషన్ పై పరిశోధనకు పీహెచ్.డీ.



పటాన్ చెరు, ఆగస్టు 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'ఐఓటీ నెట్ వర్కులలో ఉమ్మడి వనరుల కేటాయింపు, రద్దీ-అవగాహన రౌటింగ్ కోసం హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ వ్యూహాలు: మెటాహ్యూరిస్టిక్, క్వాంటం-ఆధారిత ఫ్రేమ్ వర్కులపై ఒక సమగ్ర అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. అపర్ణ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, భారీ-స్థాయి ఐఓటీ వాతావరణాలలో శక్తి సామర్థ్యం, వనరుల కేటాయింపు, కంజెషన్-అవేర్ రౌటింగ్, నెట్ వర్క్ పనితీరును మెరుగుపరచడానికి వినూత్న హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ నమూనాలను అందిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, స్కేలబిలిటీని మెరుగుపరచడానికి, కమ్యూనికేషన్ ఆలస్యాన్ని తగ్గించడానికి, వనరుల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి, అధునాతన జీవ-ప్రేరిత మెటాహ్యూరిస్టిక్ అల్గారిథమ్, క్రాస్-లేయర్ ఆప్టిమైజేషన్, ఇంటెలిజెంట్ ఎడ్జ్-ఫాగ్-క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేమ్ వర్కులను ఏకీకృతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఐఓటీ ప్రోటోకాల్‌లతో పోలిస్తే, శక్తి సామర్థ్యం, లేటెన్సీ, త్రూపుట్, రూటింగ్ స్థిరత్వం, నెట్ వర్క్ జీవితకాలంలో గణనీయమైన మెరుగుదల ఉందని సిమ్యులేషన్ ఫలితాలు నిరూపించాయన్నారు. ఈ పరిశోధన ఫలితాలకు స్మార్ట్ సిటీలు, ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక ఐఓటీ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పర్యావరణ పర్యవేక్షణ, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టములలో విస్తృతమైన అనువర్తనాలు ఉన్నాయని తెలిపారు. ఇవి తదుపరి తరం ఐఓటీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తపరిచారు. డాక్టర్ భరత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్. మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాపన్నపేటలో 'హర్ ఘర్ తిరంగా' సన్నాహక సమావేశం

**- వివిధ మోర్చాలకు నూతన అధ్యక్షుల నియామకం**



పాపన్నపేట,ఆగస్టు,10, మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి దుర్గేష్ గౌడ్ ) రాష్ట్ర, జిల్లా బీజేపీ శాఖల ఆదేశాల మేరకు పాపన్నపేట మండలం కొత్తపల్లిలో 'హర్ ఘర్ తిరంగా' సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్ చేతుల మీదుగా బీజేపీ వివిధ మోర్చాల నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మన్నె సుమలత, ఓబీసీ మోర్చాకు వడ్ల బాగేష్, యువ మోర్చాకు కేరూరి జగదీష్, కిసాన్ మోర్చాకు జిన్నా గోపాల్, ఎస్సీ మోర్చాకు బాబు, ఎస్టీ మోర్చాకు పాతలోత్ వెంకట్ నాయక్‌లను నియమించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆగస్టు 12న పాపన్నపేటలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేగూరులో కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..!

- **మళ్లీ మళ్లీ మరిగిస్తున్న నూనెపై ఆరోపణలు. టిఫిన్ నాణ్యతపై కస్టమర్ల అసంతృప్తి**
- **"ఆయిల్ మార్చితే రూ.200.. వాడిన ఆయిల్**
- **అయితే రూ.40" అంటూ నిర్వాహకుడి సమాధానం**
- **"హోటళ్లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని స్థానికుల డిమాండ్**

(స్పెషల్ కరస్పాండెంట్) నందిగామ,ఆగస్టు,10, మెదక్ టుడే న్యూస్ : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం చెగూరు గ్రామ శివారులో ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న చౌరస్తా కహానీ హోటల్‌లో టిఫిన్ నాణ్యతపై కస్టమర్లు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పూరీ, వడ, బొండా తదితర టిఫిన్ పదార్థాల తయారీలో ఉపయోగిస్తున్న నూనె నాణ్యతపై ఓ కస్టమర్ ప్రశ్నించగా, హోటల్ నిర్వాహకుడు ఇచ్చిన సమాధానం చర్చనీయాంశంగా మారింది. కస్టమర్




ప్రశ్నకు స్పందిస్తూ "ఆయిల్ చేంజ్ చేస్తే ప్లేట్ పూరీ రూ.200.. వాడిన ఆయిల్ అయితే రూ.40" అంటూ నిర్వాహకుడు చెప్పినట్లు సమాచారం. ఈ సమాధానంపై కస్టమర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యాఖ్యలపై హోటల్ నిర్వాహకుడి పూర్తి వివరణ తెలియాల్సి ఉంది.

**ఆహార నాణ్యతపై అనుమానాలు**

హోటళ్లలో వంట నూనెను పదేపదే వినియోగించడం వల్ల ఆహార నాణ్యతపై అనుమానాలు తలెత్తుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రయాణికులు, బాటసారులు ఎక్కువగా టిఫిన్ చేసే ప్రాంతాల్లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. తక్కువ ధరకు టిఫిన్ అం దించాలనే ఉద్దేశంతో ఆహార నాణ్యత విషయంలో రాజీ పడు తున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. విని యోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడం హోటల్ నిర్వాహకుల బాధ్యత అని స్థానికులు పేర్కొంటున్నారు.

**అధికారులు తనిఖీలు చేపట్టాలని డిమాండ్**

చెగూరు పరిసరాల్లోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వంట నూనె నాణ్యత, ఆహార పదార్థాల తయారీ విధానం,పరిశుభ్రత, నిల్వ విధానం తదితర అంశాలను పరిశీలించాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత హోటళ్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొత్తపల్లి బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు ఎప్పుడు?

- వారం రోజుల్లో పనులు ప్రారంభించాలి..లేకుంటే భారీ ధర్నా
- ప్రతిపక్షాలను తిట్టడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టండి:పద్మా దేవేందర్‌రెడ్డి





**పాపన్నపేట,ఆగస్టు,10, మెదక్ టుడే న్యూస్:** మెదక్--బొడ్మెట్‌పల్లి ప్రధాన మార్గంలోని కొత్తపల్లి వద్ద బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించి, వాహనదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.1.40 కోట్లతో బ్రిడ్జి నిర్మించినప్పటికీ అప్రోచ్ రోడ్డు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.వారం రోజుల్లోగా అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.ప్రతిపక్షాలను విమర్శించడం మానుకుని ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్టపై ఘనంగా ఆరుద్ర నక్షత్ర మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం

**అమీన్ పూర్, ఆగస్టు 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 15వ ఆరుద్ర నక్షత్ర పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబా సహిత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈ వేడుకను అంగరంగ వైభవంగా చేపట్టారు.ఈ పవిత్ర కార్యక్రమంలో సుమారు 100 మంది వీరశైవ జంగమ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజల్లో తరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేదమూర్తులు శివ శ్రీ సాంబశివ శర్మ , మహంతయ్య స్వామి , అర్చక సంఘం అధ్యక్షులు పురంతు వీరయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు అర్చక సంఘం సభ్యులు, దేవాలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద స్వామి, ఆలయ కార్య నిర్వహణ అధికారి దేవనాదం, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ మెంబర్స్, ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి..

- పటాన్‌చెరులో నేడు టీయూడబ్ల్యూజే--ఐజేయూ సమావేశం
- సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి



**రామచంద్రపురం ఆగస్టు 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం ఆగస్టు 11న ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు అబ్దుల్ బాసిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్, జనరల్ సెక్రటరీ చెన్న బసవేశ్వర్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టు మిత్రులందరూ పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# లోకకళ్యాణార్థం బీరంగూడలో ఘనంగా శతరుద్రాభిషేకం

- ●108 మంది అర్చకులు, వేద పండితులతో మహాన్యాస పూర్వక అభిషేకం
- ●పాల్గొన్న ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ దంపతులు






**అమీన్ పూర్, ఆగస్టు 10: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** లోకకళ్యాణం, సకాలంలో వర్షాలు కురవాలని, రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేక కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 108 మంది అర్చకులు, వేద పండితులు పాల్గొని స్వామివారికి మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ దంపతులు, కార్యనిర్వహణాధికారి దేవనాదం, ప్రధాన అర్చకులు ప్రహ్లాద, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకక్షేమం, సకాలంలో వర్షాలు కురవడం, పాడిపంటలు సమృద్ధిగా పండడం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఆరుద్ర నక్షత్రం సందర్భంగా సాయంత్రం నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించినట్లు చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఏఎంసీడైరెక్టర్ స్టాలిన్ నర్సింలు జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**చేగుంట, ఆగస్టు 10 మెదక్ టుడే న్యూస్** చేగుంట ఎఎంసి డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్టాలిన్ నర్సింలు గారిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రజనకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, స్టాలిన్ నర్సింలు రైతులకు, ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ, ఏఎంసీ డైరెక్టర్లు అన్నం ఆంజనేయులు, మొజామిల్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీలో ఘనంగా పోచమ్మ బోనాలు

- కన్నుల పండువగా బోనాల ఊరేగింపు.. ఆకట్టుకున్న పోతురాజుల నృత్యాలు





**(స్పెషల్ కరస్పాండెంట్) షాద్‌నగర్,ఆగస్టు,10, మెదక్ టుడే న్యూస్:** సాయిబాబా కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో పాల్గొనగా, బోనాల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. పోతురాజుల నృత్యాలు, శివసత్తుల శిగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీక అని అన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజ లంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాల తో ఉండాలని ఆకాంక్షి ంచారు. మున్సిపల్ చైర్మ న్ అగనూరు బసవేశ్వ రప్ప మా ట్లాడు తూ,బోనాలు తెలంగాణ సంస్కృతి, భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తా యన్నారు.కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ, ప్రజలం దరూ ఐక్యంగా ఉత్సవాలను విజయవంతం చేయడం అభినందనీ యమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, కాం గ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు, యువత, పరిసర కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతానగరంలో తాగునీటి కష్టాలు

**- వారం రోజులుగా పనిచేయని బోర్ మోటార్.. పశువులకు సైతం నీటి ఇబ్బందులు**
**- గ్రామ పంచాయతీ పరిసరాల్లో పెరిగిన గడ్డి.. పారిశుద్ధ్యంపై గ్రామస్తుల ఆందోళన**





**మెదక్ టుడే న్యూస్ ఆగస్టు :-10 (ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )**
మెదక్ జిల్లా పాపన్నపేట మండలం సీతానగరం గ్రామంలో గత వారం రోజులుగా బోర్ మోటార్ పనిచేయకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోర్ మోటార్ చెడిపోవడంతో గ్రామంలోని ప్రజలకు అవసరమైన నీరు అందకపోవడంతో పాటు పశువులకు కూడా తాగునీరు దొరకక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజువారీ అవసరాల కోసం నీటిని సమకూర్చుకోవడం గ్రామ ప్రజలకు కష్టంగా మారిందని వారు తెలిపారు. బోర్ మోటార్ మరమ్మతు చేసి నీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య ఇంకా పరిష్కారం కాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పశువులను పెంచుకుంటున్న కుటుంబాలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.

**పారిశుద్ధ్యం ఎక్కడ?**
మరోవైపు గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాల్లో గడ్డి భారీగా పెరిగిపోవడంతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో గడ్డి, చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఇతర కీటకాలు పెరిగే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.గ్రామ పంచాయతీ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి ఉన్నప్పటికీ సరైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి గడ్డి తొలగించడంతో పాటు చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

**అధికారులు స్పందించాలని డిమాండ్**
శీతానగరం గ్రామంలో నెలకొన్న నీటి సమస్యతో పాటు పారిశుద్ధ్య సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. బోర్ మోటార్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టి గ్రామ ప్రజలకు, పశువులకు నీరు అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామ పంచాయతీ పరిసరాల్లో పెరిగిన గడ్డిని తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సీతానగరం గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎదురెదురుగా బైకులు ఢీ

**- పాపన్నపేట పంచాయతీ ఉద్యోగి దుర్మరణం**



**మెదక్ టుడే న్యూస్ ఆగస్టు :-10 ప్రతినిధి పి దుర్గేష్ గౌడ్ పాపన్నపేట,**
ఎదురెదురుగా రెండు బైకులు ఢీ కొన్న ఘటనలో పాపన్నపేట గ్రామ పంచాయతీ ఉద్యోగి దుర్మరణం చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు.. పాపన్నపేట గ్రామానికి చెందిన ఆకుల కృష్ణ (40) పాపన్నపేట పంచాయతీ కార్యాలయంలో కారోబార్ గావిధులునిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం తన ద్విచక్రవాహనం పై బంధువైన వెంకట్ తో కలిసి కొత్తపల్లి వైపు నుంచి పాపన్నపేట వైపు వెళుతున్నాడు. ఇదే క్రమంలో ముస్లాపూర్ వైపు నుండి వస్తున్న బైక్ యూసుఫ్ పేట గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా ఢీ కొనడంతో కృష్ణ తీవ్ర గాయాలయ్యాయి, ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే 108, పాపన్నపేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కృష్ణ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయమై పాపన్నపేట పోలీసులు కుటింబికుల పిర్యాదుమేరకుపంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పాపన్నపేట పోలీసులు తెలిపారు.కాగా మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. ఈ సంఘటనతో పాపన్నపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.


# అన్నమే పరబ్రహ్మాం: చేగుంట ఉజ్జయిని ఆలయంలో మహా అన్నదానం

**భక్తులు సమర్పించిన ఒడిబియ్యంతో వేలాది మందికి ప్రసాద వితరణ**



**చేగుంట, ఆగస్టు 10మెదక్ టుడే న్యూస్**
ఆషాఢ బోనాల పండుగ సంబరాల్లో భాగంగా చేగుంట శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణం సోమవారం అన్నప్రసాదంతో కళకళలాడింది.ఆదివారం అమ్మవారికి భక్తి శ్రద్ధలతో భక్తులు సమర్పించిన ఒడిబియ్యాన్ని ఈరోజు మహా అన్న ప్రసాదంగా తయారుచేసి వేలాది మంది భక్తులకు వితరణ చేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయం వద్ద భక్తుల సందడి కనిపించింది. కుల, మత, వర్గ భేదం లేకుండా అందరూ ఒకే వరుసలో కూర్చుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.“అన్నదానం సర్వదానాలలో గొప్పది” అన్న సూక్తికి నిదర్శనంగా ఈ కార్యక్రమం జరిగింది. అమ్మవారి కరుణతో ఊరు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, పెద్దలు, చిన్నారులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఫీ, ఆలయ కమిటీ చైర్మన్ ఉషికే శ్రీనివాస్, కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు మహమ్మద్ అరిఫ్, ఆకుల సుఖేందర్, ఉదయ్ కుమార్, కట్ట శ్రీనివాస్, మహేష్, తలారి లింగం, శశికాంత్ గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, దాతలు విరాళాలు అందించి సహకరించారు

# పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి జర్నలిస్టుల ప్రత్యేక సమావేశం: ఐక్యతతోనే సమస్యల పరిష్కారం




**రామచంద్రాపురం: ఆగస్టు 10:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి, తమ సమస్యలను సమష్టిగా పరిష్కరించుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే – ఐజేయూ) సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనాథ్ పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రాపురం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈనెల 11వ తేదీన రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి జర్నలిస్టుల ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామని శ్రీనాథ్ వెల్లడించారు. అలాగే, పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమానికి జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, రాష్ట్ర అడహక్ కమిటీ సభ్యులు అబ్దుల్ బాసిత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి చిన్న బసవేశ్వర్‌తో పాటు పలువురు జిల్లా కమిటీ సభ్యులు హాజరవుతారని తెలిపారు.
జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులం దరూ పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనాథ్ కోరారు.

# మెలూహా నుంచి ‘అర్థ సూత్రం’

**--- ఏఐ ఆధారిత వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదిక**






**బెంగళూరు,ఆగస్టు,10,మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**
బెంగళూరుకు చెందిన ఏఐ ఆధారిత జ్యోతిష్య వేదిక మెలూహా ‘అర్థ సూత్రం’ పేరుతో వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదికను ప్రారంభించింది. వేద జ్యోతిష్య పరిజ్ఞానాన్ని కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతతో అనుసంధానించి, వ్యక్తుల ఆర్థిక సామర్థ్యం, వృత్తి అభివృద్ధి,ఆదాయ అవకాశాలు, సంపదకు సంబంధించిన ధోరణులపై వ్యక్తిగతీకరించిన అవగాహనను అందించడం ఈ నివేదిక లక్ష్యమని సంస్థ తెలిపింది.వ్యక్తి జన్మకుండలి, గ్రహాల ప్రభావాలు, సంపద, ఉద్యోగం, ఆదాయం, ఆర్థిక అవకాశాలకు సంబంధించిన జ్యోతిష్య కలయికలను విశ్లేషించి ‘అర్థ సూత్రం’ద్వారా వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తారు.సంపద యోగాలు,అనుకూలమైన ఆర్థిక కాలాలు,వృత్తి మరియు ఆదాయ సామర్థ్యంతో పాటు వ్యక్తిగత పరిహారాలు, సూచనలను కూడా నివేదిక అందిస్తుంది.సంపదకు సంబంధించిన జ్యోతిష్య మార్గదర్శకత్వంపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతోందని మెలూహా తెలిపింది.సంస్థ ప్లాట్‌ఫామ్‌లోని మొత్తం ప్రశ్నల్లో దాదాపు 15 శాతం సంపదకు సంబంధించినవే కాగా, గత 12 నెలల్లో ఇటువంటి ప్రశ్నలు 50 శాతానికి పైగా పెరిగినట్లు పేర్కొంది. సంపదకు సంబంధించిన మార్గదర్శకత్వం కోరుతున్న వారిలో 65 శాతం మంది 25--44 సంవత్సరాల వయస్సు గలవారేనని సంస్థ వెల్లడించింది.సంక్లిష్టమైన జ్యోతిష్య విశ్లేషణలను సులభంగా అర్థం చేసుకునేలా చేయడంలో తమ ఏఐ సాంకేతికత సహాయపడుతుందని మెలూహా పేర్కొంది. సంప్రదాయ జ్యోతిష్యాన్ని భర్తీ చేయడం కాకుండా, వ్యక్తిగతీకరించిన జ్యోతిష్య మార్గదర్శకత్వాన్ని మరింత సులభంగా అందించేందుకు ఏఐని సహాయక సాంకేతికతగా ఉపయోగిస్తున్నామని సంస్థ తెలిపింది.మెలూహా వ్యవస్థాపకుడు, సీఈఓ విక్రమ్ లభే మాట్లాడుతూ, సాంకేతికత సంప్రదాయ వేద జ్యోతిష్య పరిజ్ఞానాన్ని భర్తీ చేయకుండా మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తీసు కురావాలని తమ ఉద్దేశమని తెలిపారు.అర్థ సూత్రం’ వ్యక్తుల సంపదకు సంబంధించిన బలాలను గుర్తించడం,ఆదాయ అవ కాశాలను తెలుసుకోవడం,ఆర్థిక ధోరణులను అర్థం చేసుకోవడంలో సహాయపడే వ్యక్తిగత మార్గదర్శకంగా ఉపయో గపడు తుందని చెప్పారు.ప్రస్తుతం మెలూహా 190 దేశాల్లో 30 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలందిస్తోందని సంస్థ తెలిపింది. సంబంధాలు, కెరీర్, వ్యక్తిగత అభివృద్ధి, సంపద తదితర అంశాల్లో ఏఐ ఆధారిత వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తోంది.

# కార్మిక, రైతు వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**- చేగుంటలో రైతు సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ‘జైల్‌భరో’**



**చేగుంట, ఆగస్టు 10 మెదక్ టుడే న్యూస్**
కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేగుంట మండల కేంద్రంలో ఆదివారం రైతు సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ‘జైల్‌భరో’ ఆందోళన చేపట్టారు.“కార్పొరేట్ లకు కొమ్ముకాసే లేబర్ కోడ్లు వద్దు”, “రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి” అంటూ నాయకులు నినాదాలు చేశారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సంఘాల హక్కులను హరించే చట్టాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎ. విఠల్, బి. శంకర్, కె. భాస్కర్, నాయిని శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు కె. రమేష్, చి. రవి, సత్యనారాయణ, నారాయణ, రాజు, కృష్ణ, సురేష్ చౌదరి శ్రీనివాస్,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు.

# చేగుంట ఉజ్జయిని మహంకాళి బోనాల మహోత్సవాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**ప్రత్యేక పూజలు, ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే**





**చేగుంట, ఆగస్టు 10 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయ ధ్వానాలతో మారుమోగింది.ఈ సందర్భంగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనం సమర్పించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం డిష్ రాజుఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.బోనాల మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ, నిర్వాహకులు, భక్తులు, ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ తో పాటు చేగుంట బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటిసి మొదాం శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి, చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాలనాయకులు,యువకులు మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులా..?

**- పనులు చేయించుకోవడంలో వేగం.. బిల్లుల చెల్లింపులో జాప్యం**





**హైదరాబాద్,ఆగస్టు,10, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**
అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎంఎంసీ వైస్ ప్రెసిడెంట్, కాంట్రాక్టర్ సంగిశెట్టి రవీంద్ర సాగర్ ఆరోపించారు. రోడ్లు, డ్రైనేజీలు,ఇతర మౌలిక వసతుల పనులు అప్పులు చేసి పూర్తి చేస్తున్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఆలస్యం కావడంతో వడ్డీల భారం పెరుగుతోందన్నారు.పనులు పూర్తయిన వెంటనే నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించాలని, పెండింగ్ బిల్లులపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిన్న కాంట్రాక్టర్ల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..